# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | శుక్రవారం, 13- సెప్టెంబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 45 | పేజీలు 08 | వెల : 6/-


# ఎమ్మెల్యేల మధ్య మాటల యుద్ధం!

**ఓ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఇంటికి పార్టీ మారిన మరో 'బీఆర్ఎస్' ఎమ్మెల్యే!**

**అక్కడ హై టెన్షన్ వాతావరణం!**

**అరెకపూడి, కౌశిక్ రెడ్డి మధ్య జెండా జగడం**

**పార్టీ ఫిరాయింపులపై ఇద్దరి మధ్య మాటల యుద్ధం**

**గంటన్నరపాటు హైటెన్షన్.. గాంధీ అరెస్టు, విడుదల..**

**సైబరాబాద్ కమిషనరేట్‌కు హరీశ్, కౌశిక్.. ఫిర్యాదు**

**ఇది ప్రభుత్వ దాడి.. పోలీసుల వైఫల్యం: హరీశ్‌రావు..**

**నేడు గాంధీ ఇంటిని ముట్టడిస్తాం: కౌశిక్**

**ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్న కౌశిక్ అరెకపూడి..**

**గాంధీ, అనుచరులపై కేసు నమోదు**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ ఎన్నిక వివాదం చీలికి చీలికి గాలి వానగా మారింది. సవాళ్లు, ప్రతి సవాళ్లతో మొదలైన వివాదం దాడుల వరకు వెళ్ళటం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. అటు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ నివాసం, ఇటు కొండాపూర్‌లోని కౌశిక్ రెడ్డిల నివాసాల వద్ద గురువారం ఉదయం నుండి హై టెన్షన్ వాతావరణం నెలకొంది. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతిపక్షాలకు దక్కాల్సిన పిఏసి చైర్మన్ పదవిని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీకి ఎంపిక చేయటం పట్ల బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దాంతో గాంధీ తాను బీఆర్ఎస్ సభ్యుడినే అని, ప్రతిపక్ష పార్టీకే పదవీ ఇచ్చారని పేర్కొనడం తో వివాదం మొదలైంది. బీఆర్ఎస్ సభ్యులు అయితే గాంధీ ఇంటి మీద గురువారం నాడు గులాబీ జెండా ఎగురవేసి,కండువా కప్పుతానని, లేనట్లయితే చీర,గాజులు పంపుతానని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సవాల్ విసిరారు%ొా%కొండాపూర్ కొల్లా లగ్జరీయాలో నివాసం ఉండే కౌశిక్ రెడ్డి బయటకు రాకుండా గచ్చిబౌలి పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. దాంతో ఉదయం 11 గంటల వరకు వేచియున్న గాంధీ పెద్ద ఎత్తున తన అనుచరులతో కొండాపూర్‌లోని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటికి బయలుదేరడానికి సిద్ధం అవ్వగా పోలీసులు నిరాకరిస్తే, తన నియోజకవర్గంలో తనకు తిరగవద్దని ఎలా చెబుతారని వాహనాల్లో తరలివెళ్లారు. కౌశిక్ రెడ్డి నివాసం ఉండే గేటెడ్ కమ్యూనిటీ గేట్లను బద్దలు కొట్టిన అనుచరులు లోపలికి వెళ్లి కోడిగుడ్లు, రాళ్లు, టమాటాలతో దాడికి పాల్పడ్డారు. ఇరువురు నాయకుల అనుచరుల మధ్య తోపులాట, కుర్చీలతో దాడులు చేసుకున్నారు. కౌశిక్ రెడ్డి ఇంట్లో అద్దాలు ధ్వంసం అయ్యాయి. పెద్ద ఎత్తున నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లిం ది. పోలీసులు ఇరువర్గాల వారిని చెదరగొట్టే ప్రయత్నం చేశా రు. ఒక దశలో ఎమ్మెల్యే గాంధీ కౌశిక్ రెడ్డి ఇంటి ముందు ధర్నాకు ఉపక్రమించారు. పరిస్థితి విషమంగా మారుతుండటంతో గాంధీని పోలీసులు అరెస్ట్ చేసి తమ వాహనంలో గచ్చిబౌలి మీదుగా నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పలువురు

మిగతా 7లో..

# ఏచూరి ఇక లేరు



న్యూఢిల్లీ : ప్రముఖ కమ్యూనిస్టు నేత , సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) గురువారం కన్నుమూశారు. వామపక్ష ఉద్యమాలతో, అంతకు ముందు విద్యార్థి సంఘాల ఆందోళనలతో నిండైన మేళవింపులు సొంతమైన వ్యక్తిత్వం ఆయనది. న్యూమోనియా లక్షణాలు తరువాతి దశలో తీవ్రస్థాయి శ్వాసకోశ సమస్యలు తలెత్తాయి. ఈ దశలో స్థానిక ఎయిమ్స్ లో చికిత్స పొందుతూ గురువారం ఆయన మృతి చెందారు. దేశంలో రాజకీయ పార్టీలకు అతీతంగా కూడా ఆయన పలువురి మన్ననలు అందుకున్న నేతగా నిలిచారు. అత్యుత్తమ పార్లమెంటేరియన్‌గా ఖ్యాతి దక్కించుకున్న ఏచూరి వయస్సు 72 సంవత్సరాలు. ఆయన చనిపోయిన విషయాన్ని సిపిఎం వర్గాలు, ఆసుపత్రి అధికారులు వెల్లడించారు. ఆయన మరణం వార్త కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలు, నేతలలో తీవ్ర విషాదాన్ని నింపింది. గత కొంత కాలంగా ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వచ్చారు. వెంటిలేటర్ ద్వారా ఆయనకు కృత్రిమ శ్వాస అందించేందుకు యత్నించారు. అయితే కొద్దిరోజుల పాటు వెంటిలేటర్ మీదనే గడిపారు. మధ్యాహ్నం 3 గంటల 5 నిమిషాల ప్రాంతంలో ఆయన కన్నుమూసినట్లు అధికారులు వెల్లడించారు. ఊపిరితిత్తులకు సంబంధించిన తీవ్ర సమస్యతో ఆయన బాధపడుతున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆయన సిపిఎం సంచాలక బాధ్యతల్లో ఉన్నారు. నిరాడంబర శైలి, జాతీయ అంతర్జాతీయ విషయాలపై పరిపూర్ణ అవగావహన, గ్రామీణ ప్రాంత జనం కడగండ్లపై ఆయనకు పట్టుంది. పార్లమెంట్ వేదికగా ఈ విషయాలను పలు మార్లు ప్రస్తావించారు. ఆగస్టు 19వ తేదీన ఆయన న్యూమోనియా లక్షణాలతో ఆసుపత్రిలో చేరారు. ఐసియూలో చేర్చి చికిత్స నిర్వహిస్తున్నారు. అయితే ఊపిరితిత్తుల లో ఇన్‌ఫెక్షన్ ముదిరిపోవడంతో , దీనిని నయం చేయడం వీలుకాకపోవడంతో ఆయన తుదిశ్వాస విడిచిపెట్టాల్సి వచ్చింది. లంగ్స్ సంబంధిత ఫంగల్ ఇన్‌ఫెక్షన్ ఆయనకు ముప్పుగా మారిందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. జెఎన్‌యు విద్యార్థి.. ఎస్ఎఫ్ఐ ఉద్యమ సంధానకర్త : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మూలాలు..మద్రాస్‌లో స్థిరపడ్డ కుటుంబం ఏచూరి 1952 ఆగస్టు 12వ తేదీన జన్మించారు. ఆయన పూర్వీకుల మూలాలు తెలంగాణలోని పాలమూరు జిల్లాలో ఉన్నాయి. మద్రాసులో స్థిరపడిన తెలంగాణ కుటుంబం ఆయనది. తండ్రి ఏచూరి సర్వేశ్వర సోమయాజి, తల్లి ఏచూరి కల్పకం. ప్రాథమిక విద్యాభ్యాసం హైదరాబా ద్‌లో సాగింది. ఇక్కడి ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో మెట్రిక్యులేషన్ చేశారు. ఏచూరి విద్యాభ్యాసం ఎక్కువగా ఢిల్లీలోనే జరిగింది. జెఎన్‌యూలో చేరిన తరువాత ఆయన కమ్యూనిస్టు భావజాలం వైపు ఆకర్షితులు అయ్యారు. ఈ క్రమంలో విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐలో చేరారు. ఆయన నాయకత్వ లక్షణాలు గుర్తించి సిపిఎం 1984లో ఆయనను పార్టీ కేంద్ర కమిటీ సభ్యులుగా నియమించింది. తరువాత 1992లో ఆయన పార్టీ పొలిట్‌బ్యూరోకు ఎన్నికయ్యారు. ఉమ్మడి కమ్యూనిస్టు సీనియర్ నేతలతో కూడా పలు ఉద్యమాలలో పాలుపంచుకున్న అనుభవం ఆయనది. 2005 నుంచి 2017 వరకూ ఆయన 12 సంవత్సరాల పాటు రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు. సంఘటితంగానే మోడీ కేంద్రీకృత బిజెపిని ఎదుర్కోవచ్చునని పేర్కొన్నారు. తెరవెనుక సంప్రదింపులతో పలువురు నేతలను ఏకతాటికి తీసుకువచ్చారు. కాగా కాంగ్రెస్ ఎంపి , ఇప్పటి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తరచూ సీతారాం ఏచూరిని తన రాజకీయ గురువులలో ఒకరని కొనియాడిన సందర్భాలు ఉన్నాయి.

## ఏచూరికి నేతల నివాళి

సీతారాం ఏచూరి మృతి వార్త తెలియగానే అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ విచారం వ్యక్తం చేశారు. విభిన్న సంస్కృతుల భారతదేశ స్వరూపం గురించి ఏచూరికి ప్రగాఢ అవగావహన ఉందని కొనియాడారు. భారతదేశ ప్రధాన సంవిధానానికి ఇంతకాలం సంరక్షకుడిగా నిలిచారని చెప్పారు. ఆయన ఓ స్నేహితుడు, గురువు, కుటుంబానికి, సన్నిహితులు, అభిమానులకు ప్రగాఢ సంతాపం అని తెలిపారు. ఆయన గొప్ప పార్లమెంటేరియన్, సహృదయులు, వెన్నుచూపని మార్క్సిస్టు అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ పేర్కొన్నారు. మానవతావాది, బహుభాషా ప్రజ్ఞాశాలి. సిపిఎం పునాదికర్త అని కొనియాడారు. సలాం , మీరు త్వరగా వదిలిపెట్టి వెళ్లారు. అయితే మీరందించిన సేవలు అమూల్యం , చిరస్మరణీయం అని పలువురు నేతలు ప్రకటన వెలువరించారు.

# పన్నుల్లో రాష్ట్రాల వాటాను 50శాతానికి పెంచాలి



**స్థానిక ప్రాధాన్యతకనుగుణంగా ఖర్చుకు అనుమతించాలి**

**కేరళలో జరిగిన ఆర్థిక మంత్రుల సమ్మేళనంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను 41 నుంచి 50శాతానికి పెంచాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 16వ అర్థిక సంఘం రాష్ట్రాల్లో పర్యటిస్తున్న నేపథ్యంలో కేరళ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గురువారం తిరువనంతపురంలో సదస్సు నిర్వహించారు. కేరళ సీఎం పినరరు విజయన్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి తమిళనాడు, కర్ణాటక, కేరళ, పంజాబ్, రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కుల విషయంలో సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నదని విమర్శించారు. పన్నుల వాటాల విషయంలో కేంద్రం ఆధిపత్యం వల్ల రాష్ట్రాల అభివృద్ధికి తగినన్ని నిధులు లేకుండా పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాలు వారి స్థానిక ప్రాధాన్యతకు అనుగుణంగా వ్యయం చేయడానికి అనుమతించడంతో పాటు డీ లిమిటేషన్‌లో దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యాన్ని పరిరక్షించాలని కోరారు. కేంద్రం ఖాతాలో పెరుగుతున్న సెస్సులు సర్‌ఛార్జీల వినియోగాన్ని నిరోధించాలని సూచించారు. ఆర్థిక వివేకం ఉన్న రాష్ట్రాలు రుణాలు తీసుకోవడంలో అధిక స్వయం ప్రతిపత్తిని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను 32 శాతం నుంచి 42 శాతానికి పెంచుతూ 14వ ఆర్థిక సంఘం చేసిన నిర్ణయం తప్పుదోవ పట్టించేదేనని అభిప్రాయ పడ్డారు. సెస్సులు సబ్ చార్జీల ఆదాయాన్ని కేంద్రం రాష్ట్రాలతో పంచుకోవడం

మిగతా 2లో..

# విద్యుత్ బిడ్డింగ్‌కు అనుమతించండి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. విద్యుత్ కొనుగోలుకు సంబంధించి బకాయిల చెల్లింపుపై గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో రూ.261 కోట్లు చెల్లించాలని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఫిర్యాదు చేయడంతో తెలంగాణ డిస్కమ్‌లు విద్యుత్ కొనుగోలు బిడ్‌లో పాల్గొనకుండా నేషనల్ డిస్పాచ్ సెంటర్ అడ్డుకుంది. ఉదయం నుంచి విద్యుత్ కొనుగోలుకు బిడ్లు వేయకుండా పవర్ ఎక్చేంజీలు నిలిపివేశాయి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేసింది. విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ నిర్ణయంపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వాన్ని విద్యుత్ బిడ్డింగ్‌కు అనుమతించాలని ఎన్ఎల్‌డీసీని ఆదేశించింది. దీంతో విద్యుత్ కొనుగోలు బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు ప్రభుత్వానికి అడ్డంకి తొలగింది.

## విద్యుత్తు సంస్థలకు భారీ షాక్ :

గత ప్రభుత్వ నిర్వాకంతో రాష్ట్రంలోని విద్యుత్తు సంస్థలకు భారీ షాక్ తగిలింది. ఏకంగా రాష్ట్రమంతటా విద్యుత్తు సరఫరా నిలిచిపోయే ప్రమాదం హైకోర్టు జోక్యం చేసుకోవటంతో త్రుటిలో తప్పినట్లయింది. ఛత్తీస్ గఢ్ విద్యుత్తు సరఫరాకు పవర్ గ్రిడ్ తో చేసుకున్న కారిడార్ ఒప్పందం చినికి చినికి గాలివానగా మారింది. కారిడార్ కు సంబంధించి తమకు చెల్లించాల్సిన రూ.261 కోట్లు బకాయి పడిందని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ కు ఫిర్యాదు చేసింది. తెలంగాణను డిఫాల్టర్ జాబితాలో చేరుస్తూ ప్రాప్టీ పోర్టల్ లో నమోదు చేసింది. పవర్ గ్రిడ్ ఫిర్యాదు ఆధారంగా నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ తెలంగాణ డిస్కంలు విద్యుత్తు బిడ్లలో పాల్గొనకుండా నిలిపివేసింది. బకాయిలు ఇచ్చేంత వరకు పవర్ ఎక్షేంజీల నుంచి విద్యుత్తు కొనుగోళ్ల లావాదేవీలు ఆపాలని నిర్ణయం తీసుకుంది. గురువారం ఉదయం నుంచి పవర్ ఎక్చేంజీలు తెలంగాణ డిస్కంలను విద్యుత్తు కొనుగోలుకు బిడ్లు వేయకుండా నిలిపివేశాయి. ఈ విషయం తెలిసిన వెంటనే ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యుత్తు శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు.



రాష్ట్రంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం రాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వెంటనే హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయాలని ఆదేశించారు. సీఎం సూచనలతో డిస్కం, ట్రాన్స్ కో అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. రాష్ట్రంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం తలెత్తే ప్రమాదముందని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లింది. కారిడార్‌కు రీలింక్విష్మెంట్ ఛార్జీల చెల్లింపు వ్యవహారం సెంట్రల్ ఈఆర్సీ విచారణలో ఉండగా ఈలోపు పవర్ గ్రిడ్ వ్యవహరించిన తీరును డిస్కం అధికారులు తప్పు బట్టారు. తెలంగాణను డిఫాల్టర్‌గా ప్రకటించి, విద్యుత్తు కొనుగోళ్ల లావాదేవీలను నిలిపివేయడం అన్యాయమని, రాష్ట్రంలో విద్యుత్తు అంతరాయం తలెత్తకుండా వెంటనే తగిన ఆదేశాలు జారీ చేయాలని డిస్కంల తరపున ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. బకాయిల చెల్లింపునకు సంబంధించి ప్రాప్టీ పోర్టల్ లో పవర్ గ్రిడ్ నమోదు చేసినా మరో 75 రోజుల పాటు చెల్లింపులకు గడువు ఉంటుందని, అదేమీ పట్టించుకోకుండా కరెంట్ కొనుగోళ్లపై ఆంక్షలు విధించటం సరైంది కాదని నివేదించారు. ఈ వ్యవహారంపై స్పందించిన హైకోర్టు డిస్కంలకు వెంటనే పవర్ ఎక్చేంజీల లావాదేవీలను పునరుద్ధరించాలని ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం తలెత్తకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, సంబంధిత బాధ్యులకు తెలియచేయాలని సూచించింది. కారిడార్ ఛార్జీలు, బకాయిల విషయంలో సెంట్రల్ ఈఆర్సీలో ఉన్న కేసు విచారణ పూర్తయ్యేంత వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని పవర్ గ్రిడ్ కు సూచించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## తెలంగాణ డిస్కంల మెడకు కారిడార్ వివాదం :

ఛత్తీస్ గడ్ నుంచి విద్యుత్తును తెచ్చుకునేందుకు గత ప్రభుత్వం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (పీజీసీఐఎల్) తో విద్యుత్తు సరఫరాకు కారిడార్ బుక్ చేసుకుంది. ఈ కారిడార్ వివాదం ఇప్పుడు తెలంగాణ డిస్కంల మెడకు చుట్టుకుంది. అవసరం లేకున్నా గత ప్రభుత్వం అనాలోచితంగా కారిడార్లను ముందుగానే బుక్ చేసుకుంది. కేవలం 1000 మెగావాట్ల కారిడార్ సరిపోతుండగా అనవసరంగా మరో 1000 మెగావాట్ల విద్యుత్తు సరఫరాకు అడ్వాన్సు కారిడార్ బుక్ చేసింది. తెలంగాణ డిస్కంలు ఛత్తీస్‌గఢ్ స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌తో మర్వా థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి 1000 మెగావాట్ల విద్యుత్ సరఫరాకు 2015 సెప్టెంబర్ 22న 12 ఏండ్ల కాలానికి బ్యాక్-టు-బ్యాక్ లాంగ్ టర్మ్ విద్యుత్తు కొనుగోలు ఒప్పందం కుదుర్చుకుంది. చత్తీస్ గఢ్ విద్యుత్తును రాష్ట్రానికి తెచ్చుకునేందుకు డిస్కంలు పవర్ గ్రిడ్ తో 2000 మెగావాట్ల సామర్థ్యముండే కారిడార్ బుక్ చేసింది. 25 సంవత్సరాల పాటు విద్యుత్తు సరఫరాకు పవర్ గ్రిడ్‌కు దరఖాస్తు చేసుకున్నాయి. ఛత్తీస్‌ఘడ్ నుంచి ఆశించిన విద్యుత్ రాకపోవడంతో డిస్కంలు కారిడార్ విషయంలోనూ వెనుకడుగు వేశాయి. కేవలం 1000 మెగావాట్ల విద్యుత్తు కారిడార్ కు సంబంధించిన పీపీఏపై పవర్ గ్రిడ్ ఒప్పందంపై డిస్కంలు సంతకం చేశాయి. కానీ పవర్ గ్రిడ్ మొత్తం 2000 మెగావాట్ల ఒప్పందంపై సంతకం చేయాలని పట్టుబట్టింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో పవర్ గ్రిడ్ తో ఆ ఒప్పందం చేసుకున్నట్లు డిస్కం చెబుతోంది. అందులో వెయ్యి మెగావాట్లు 2017 ఏప్రిల్ 1 నుంచి అమలు కావాలి. మిగిలిన 1000 మెగావాట్లు 2018 నవంబర్ నుంచి అందుబాటులోకి రావాలి.

# వైద్యారోగ్య శాఖ పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించాలి

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**వైద్యుల హాజరును నిరంతరం పర్యవేక్షించాలని డీఎంహెచ్ఓకు ఆదేశం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

వైద్యారోగ్య శాఖ పనితీరును మరింతగా పటిష్టపర్చి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులకు సూచించారు. మోపాల్ మండలం ముదక్ పల్లిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆయా విభాగాలను, ఔషధాలు నిలువ ఉంచిన స్టోర్ రూమ్, రోగుల ఇన్ పేషంట్ వార్డు, ల్యాబ్ తదితర వాటిని సందర్శించి, రిజిస్టర్లను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీయగా, పలువురు అందుబాటులో లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముదక్ పల్లి పీ.హెచ్.సీ పరిధిలో డెంగ్యూ కేసులు నమోదవుతుండడాన్ని గమనించి, అందుకు గల కారణాలు ఏమిటని వైద్య సిబ్బందిని ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా వ్యాప్తంగా గల అన్ని పీ.హెచ్.సీలు, ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది అందరూ సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని, ప్రతిరోజూ ఉదయం వేళలోనే అటెండెన్స్ ను పర్యవేక్షించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖలో స్పష్టమైన మార్పు కనిపించాలని, క్షేత్ర స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరును గాడిలో పెట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. అన్ని ఆసుపత్రులు, పీ.హెచ్.సీల వైద్యులతో సమీక్ష నిర్వహించి, ప్రజలకు అందుబాటులో ఉంటూ అంకిత భావంతో వైద్యసేవలు అందించేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. ఎక్కడైనా పీ.హెచ్.సీలో వైద్యాధికారి సెలవులో ఉంటే, ఇతర ఆసుపత్రుల నుంచి ప్రత్యామ్నాయంగా వైద్యులను సర్దుబాటు చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు వైద్య సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యానికి తావుండకూడదని అన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలేందుకు ఆస్కారం ఉన్నందున వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలు అందించాలని సూచించారు. పాము కాటు, కుక్కకాటు మందులతో పాటు అన్ని అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని హితవు పలికారు.



## బీపీజే సభ్యత్వ నమోదు కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం మాక్లూర్ మండల మాదపూర్ బీజేపీ పార్టీ కార్యాలయం లో, ఆర్మూర్ నియోజక వర్గం ప్రముఖ్ గంగోని సంతోష్ అధ్యర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గంగోనిసంతోష్ మాట్లాడుతూ, ప్రతి బూత్ అధ్యక్షులు, బూత్ కి 200 మందిని మెంబర్షిప్ చేయాలని కోరారు.గ్రామాలలో ప్రజలు బీజేపీ మెంబర్ షిప్ తీసుకోవటానికి సిద్ధంగా యున్నారని, బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఇంటింటికి వెల్లి, రికార్డ్ స్థాయిలో మెంబర్ షిప్ చేయాలని,కార్యకర్తలని, బూత్ అధ్యక్షులను కోరారు.మనదేశప్రధాని నరేంద్రమోడీ 10 సంవత్సరాలనుండి,ఎన్నో సంక్షేమ పతకాలు ప్రవేశపెట్టి, ప్రతి గడపగడపకు చేరేవిందంగా ఆచరణలో పెట్టారని అన్నారు.కనుక మోదీ ప్రభుత్వాన్ని బలపరచటానికి పెద్దమొత్తం లో బిజేపీసభ్యత్వ నమోదు కార్యక్రమం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఈయనతోపాటు జిల్లా కార్యదర్శి అనీల్ కుమార్ కులకర్ణి,జిల్లా యువమోర్చ కార్యదర్శి ముప్పెడ గంగారెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గం ఒబీసీ మోర్చా కార్యదర్శి గంగోని వినోద్, మండల కార్యదర్శి మదారి రాజు,మండల యువమోర్చ అధ్యక్షులు రాథోడ్ రాజశేఖర్,మండల సభ్యత్వ ప్రముఖ్ గల్వె శ్రీకాంత్, శక్తి కేంద్రం ఇంచార్జ్ సంజీవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ గుండాల దాడికి ఖండన



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారాస శాసన సభ్యుడు కౌశిక్ రెడ్డి పై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నిజామాబాద్ జిల్లా భారాస లీగల్ సెల్ అధ్యక్షుడు దాదన్నగారి మధు సూదన్ రావు తెలిపారు. ప్రజా పాలన అంటు ప్రజాస్వామ్య విరుద్ధంగా పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు సమాధి కట్టే రోజు దగ్గర్లోనే ఉందని ఆయన అన్నారు. భౌతిక దాడులతో భారాస నోరు మూయలేరని, హైదరాబాద్ లాంటి ఆర్థిక నగరంలో ఆరాచకత్వాన్ని భారాస శ్రేణులు సహించబోవని రావు పేర్కొన్నారు. అరికే పూడి గాంధి తన శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## సిపిఎం అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరికి సంతాపం ఘన నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అనారోగ్యంతో ఢిల్లీలోని ఏమ్స్ హాస్పటల్లో మరణించినందున ఆయన మరణానికి సంతాప సూచకంగా సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జెండాను అవనతం చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపాన్ని ప్రకటించారు. అనంతరం జరిగిన సంతాప సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో కమ్యూనిస్టుల ఐక్యత కొరకు అతి నిర్మాణంలో యువత భాగస్వామ్యం కోసం విశేష కృషి చేశారని, అనేక ప్రజా సమస్యల పరిష్కారంలో చట్టసభల్లో, ప్రజా ఉద్యమాల్లో, విశేష కృషి చేశారని విద్యార్థి సంఘ నాయకుడిగా తన ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించి పార్టీ అఖిలభారత కార్యదర్శిగా సేవలందించారని, నిజామాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా జరిగిన బహిరంగ సభలో 2017లో బహిరంగ సభకు హాజరై ప్రజా పోరాటాల పైన తెలియజేస్తూ జిల్లాలో ఉన్న సమస్యలను కూడా ప్రస్తావించటం జరిగిందని అన్నారు. ఆ రకంగా ఈ జిల్లాతో సీతారామయ్య చిరు అనుబంధం ఉన్నదని తెలియజేశారు. ఈ సంతాప సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట రాములు, నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యులు రామ్మోహన్, విగ్నేష్, నాయకులు రాములు, నరసయ్య, సిర్పులింగం, సతీష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఏఆర్పీ విద్యార్థి ఎంపిక



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయిలో నిర్వహించిన ఖోఖో పోటీల్లో ఏఆర్పీక్యాంప్ చెందిన విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయినట్లు గవర్నమెంట్ హైస్కూల్ ప్రధానో పాధ్యాయుడు రమేష్ తెలిపారు. ఈనెల 9న కామారెడ్డి జిల్లా పాల్వంచలో నిర్వహించిన 34వ సబ్ జూనియర్ ఛాంపియన్ షిప్ జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో ఏఆర్పీ క్యాంప్ గవర్నమెంట్ హైస్కూల్ కు చెందిన 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని అమూల్య ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యింది. హైదరాబాద్ లోని మౌలాలిలో ఈ నెల13 నుండి 15 వరకు జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో అమూల్య ఆడనున్నదని ఆయన తెలిపారు.ఈ మేరకు విద్యార్థిని, పిఈటీ సౌజన్యను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించి శాలువలతో సన్మానించారు.

## అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో పోషణ మాసం .పోషణ అభియాన్ కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని అంగన్వాడి టీచర్స్ అందరు కలిసి పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ సిడిపిఓ మేడం సమీరా హాజరైనారు అడిషనల్ సిడిపివో మాట్లాడుతూ. ఐరన్ కంటెంట్ ఉన్న ఫుడ్ తీసుకోవాలని. బెల్లము. అటుకులు. మరమరాలు ఐరన్ కంటెంట్ ఉన్న ఫుడ్డు తో పాటు సి విటమిన్ కూడా తీసుకున్నప్పుడే ఐరన్ అనేటువంటిది అబ్జర్వ్ అవుతుందని ఈ విషయం అంగన్వాడీ టీచర్లు గమనించాలని. దీనిపైన ప్రత్యేకమైన దృష్టి సాధించాలని. అంగన్వాడి టీచర్లకు సూచించినారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది పౌష్టికాహారంతో కూడుకున్నటువంటి ఫుడ్డు డిస్ప్లే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్స్ నుంచి మెడికల్ ఆఫీసర్స్ మేడం స్వర్ణలత. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి మేడం హెచ్ ఈ ఓ వెంకటేశ్వర్లు, ఏపీఎం జానీ మియా సార్,, అండ్ ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ధనమ్మ పారిజాత, ఏఎన్ఎం శ్రీలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ బత్తుల హేమలత. పబ్బు నాగమణి. మండలంలోని అంగన్వాడి టీచర్లు అందరూ పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయానికి తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - పిట్లం

కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) గురువారం నాడు పిట్లం మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపం చాయతీ వార్డు వారి ఓటర్ల జాబితా తయారీ అసెంబ్లీ ఓటర్ల జాబితాకు సంబంధించి పోలింగ్ స్టేషన్ వారీగా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం పరిశీలించారు. అనంతరం ఎల్ఆర్ఎస్ సర్వే గురించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ వేణు గోపాల్, ఎం పీడీవో కమలాకర్, ఎంపీవో, మండల గిర్దావర్ శీతల్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట వారోత్సవాలు



**తెలంగాణ సాయిధ రైతాంగ పోరాట యోధులకు ఘన నివాళులు**

టైమ్స్ అఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వారోత్సవాల్లో భాగంగా తుంగతుర్తి మండలం కొత్తగూడెం గ్రామంలో పోరాట యోధులు భీం రెడ్డి నర్సింహా రెడ్డి స్థూపం,మల్లు స్వరాజ్యం ఫోటోకు మల్లే పాక మైసయ్య,స్థూపం కు పూలమాలలు వేసి జోహార్లు అర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, పులుసు సత్యం కళాకారులు మరియు మండల నాయకులుపాల్గొన్నారు.

## పన్నుల్లో రాష్ట్రాల వాటాను 50శాతానికి పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)..

లేదనీ, వాటిపై ఆధారపడడం మూలంగా స్థూల పన్ను ఆదాయం 28 శాతానికి పెరిగిందని చెప్పారు. ఈ ధోరణి మూలంగా రాష్ట్రాలకు అందుబాటులో ఉన్న వనరుల్లో గణనీయంగా కోత పడిందనీ, జీఎస్టీ పరిహారంలో వ్యత్యాసం మూలంగా రాష్ట్రాల ఆర్థిక స్థితి దెబ్బ తింటున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభాలో 19.6శాతం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు జీడీపీలో 30శాతం వాటా అందిస్తున్నప్పటికీ పన్నుల పంపిణీ వాటా కింద 21.073నుంచి 15.800 శాతానికి ఫైనాన్స్ కమిషన్ తగ్గించిందని పేర్కొన్నారు. "రాష్ట్రాలు రుణాలు తీసుకోవాలంటే కేంద్రం అనుమతి తీసుకోవాలి. మరి కేంద్రం సొంత ద్రవ్యలోటు లక్ష్యాలను మించిపోతున్నది. ఇది ప్రస్తుత జీడీపీలో 5.6శాతంగా ఉంది. దీని వల్ల ఆర్థిక బాధ్యత కలిగిన రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోంది..

## శ్రీ మార్కండేశ్వర దేవాలయ నూతన కార్యవర్గము



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణ పూర్ మండల కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర దేవాలయ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా సురేపల్లి కుచేలు, ఉపాధ్యక్షులుగా చెరిపల్లి లక్ష్మయ్య, మిర్యాల రాజరత్నం, ప్రధాన కార్యదర్శిగా గుర్రం వెంకటేశం, కోశాధికారిగా ఎలె నరసింహా, సహాయ కార్యదర్శిగా చిలుకూరి శ్రీనివాస్,ప్రచార కార్యదర్శి లు గా మాకం శ్రీనివాస్,కర్నాటి నవీన్ లు కార్యవర్గ సభ్యులుగా,మాకం యాదగిరి,పున్న విజయ్,గంజి రాములు, దోర్నాల అంజయ్య, మాకం రామకృష్ణ, సురేపల్లి రాములు, సురేపల్లి జవహర్, సింగం భాస్కర్, లు ఎన్నికయ్యారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



పుట్టపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో చెక్కు పంపిణి చేశారు. మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో LOC & CMRF చెక్కు మంజూరు చేయించడం చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరపునకు హృదయ పూర్వక దన్యవాదాలు తెలియజేస్తున్నాం. సుక్క మణెమ్మ. భర్త మల్లయ్య. 2,50,000/- చెక్కు మంజూరు చేశారు. తడక గణేష్ తండ్రి శ్రీనివాస్ కు 2,50,000/- చెక్కు మంజూరు చేశారు. పానుగంటి క్రాంతి తండ్రి సుబ్బారావు కు 42,000/- చెక్కు మంజూరు చేయించడం జరిగింది ఇట్టి చెక్కులను కాంగ్రెస్ పార్టి గ్రామ శాఖ ఆధ్వర్యంలో పంపిణి చేశారు.

## వీధికుక్క దాడిలో వ్యక్తికి తీవ్రగాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



గ్రామాల్లో,పట్టణాల్లో అనే తేడా లేకుండా వీధి కుక్కలు జనాలపై దాడులకు పాల్పడుతూ భయ బ్రాంతులకు గురి చేస్తున్నాయి. తాజాగా ఎడపల్లి మండలం బాపునగర్ గ్రామంలో గురువారం ఉదయం ఏఆర్పీ క్యాంప్ గ్రామానికి చెందిన సుందర్ అనే వ్యక్తి బాపునగర్ గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లేందుకు వీధిలో వెళుతుండగా ఆయనపై వీధి కుక్క దాడి చేయడంతో సుందర్ కి తీవ్ర గాయాలు అయ్యాయి.వీధికుక్క దాడిని గమనించిన బంధువులు సుందర్ ని చికిత్స కోసం ఎడపల్లి లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గ్రామంలో కుక్కలు సైర్య విహారం చేస్తున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు.ఈ సమస్య ఒక్క గ్రామనిదే కాదని మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొందని మండల ప్రజలు పేర్కొంటున్నారు. గ్రామస్తులను కుక్కల దాడుల నుండి కాపాడాలని కోరుతున్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
13-09-2024
3

## 19 నుండి చింతకాని మండల స్థాయి పాఠశాల క్రీడలు



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

చింతకాని మండల వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సమావేశం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతకానిలో మండల విద్యాశాఖ అధికారి మోదుగుల శాంసన్ అధ్యక్షున గురు వారం జరిగింది. ఈ సమావేశంలో చింతకాని మండల స్థాయి పాఠశాల క్రీడలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లచ్చగూడెంలో నిర్వహించబడునని మండలం పాఠశాల క్రీడల కార్యదర్శి పునాటి వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ మండల స్థాయి పాఠశాల క్రీడలకు ఉచిత భోజనం క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలను నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లచ్చగూడెం ప్రధానోపాధ్యాయులు హుస్సేన్ తెలియజేశారు. ఈ యొక్క సమావేశమునకు మండల నోడల్ ఆఫీసర్ వి.శ్రీనివాస్ రావు , ప్రధానోపాధ్యాయులు శర్మ, యం శ్రీనివాస్ రావు, ఆర్ శ్రీనివాస్ రావు పి డి లు సైదేశ్వర రావు, కృష్ణారావు, నాగేశ్వరరావు, ఈశ్వరి, రవి, గోపి పాల్గొన్నారు.

# కార్మిక సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ కృషి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి కార్మిక వర్గం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)ని నమ్మి గురుతర బాధ్యతను అప్పగించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా, కార్మిక సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, యాజమాన్యంతో చర్చించి, కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి కృషి చేస్తుందని యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు తెలిపారు. గురువారం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో వర్క్ షాప్ యూనియన్ పిట్ కార్యదర్శి సిహెచ్పి శర్మ ఆధ్వర్యంలో వారు వర్క్ షాప్ కార్మికులను కలిసి, కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ, సుదర్శన్‌లు మాట్లాడుతూ 9న హైదరాబాద్‌లోని సిఎండి కార్యాలయంలో యూనియన్ గుర్తింపు హోదా పత్రాన్ని ఇవ్వడం తీసుకోవడం జరిగిందని తెలిపారు. తక్షణమే ఆర్థికపరమైనటువంటి అంశాలలో భాగంగా కార్మికులకు సింగరేణి లాభాల్లో నుండి 35 శాతం లాభాల వాటా ఇవ్వాలని కోరుతూ, ఒకటి ,రెండు రోజులలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరివి రాజ్ కుమార్‌ల నేతృత్వంలో ఏఐటీయూసీ బృందం సింగరేణి సిఎండి ని కలిసి, సెప్టెంబర్ లోనే లాభాల వాటాతో పాటు దసరా అడ్వాన్స్ ఇవ్వాలని కోరడం జరుగుతుందన్నారు. దీపావళి బోనస్ (పిఎల్ఆర్ బోనస్) కోల్ ఇండియా యాజమాన్యంతో చర్చించి, మెరుగైన బోనస్ ను సైతం సాధించడం జరుగుతుందన్నారు. మిగతా సమస్యలైనటువంటి పెర్క్ పై ఐటి మాఫీ, సొంతింటి కల సాకారం తదితర అంశాలను ఒక్కొక్కటిగా కార్పొరేట్ స్థాయి చర్చల్లో పెట్టి, పరిష్కరిస్తామని తెలిపారు. అదేవిధంగా ఏరియా స్థాయి సమస్యలను ఏరియా జనరల్ మేనేజర్ స్థాయి స్ట్రక్చర్ సమావేశాలలో పెట్టి, పరిష్కరిస్తామన్నారు. సింగరేణి కార్మిక వర్గం ఆందోళన పడవద్దని, ఎర్రజెండా యూనియన్ అయిన ఏఐటీయూసీ నిరంతరం కార్మిక పక్షాన ఉండి, పోరాడి, హక్కులు సాధిస్తామని తెలిపారు. అనంతరం వర్క్ షాప్ కార్మికులకు డ్రెస్ కోడ్ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు పెద్దపల్లి బానయ్య, టేకుమట్ల తిరుపతి, ఆంటోని దినేష్, పిట్, సేఫ్టీ కమిటీ నాయకులు మస్క భూమయ్య, కన్నం వేణు, ఈ రాజేశ్వర్ రావు, కొండ వెంకటేష్, కన్నెబోయిన రాజయ్య యాదవ్, సిద్ధం లక్ష్మణ్, బైరీ పోషాలు, పొన్నం శ్రీనివాస్, కే రమేష్, డ్రైవర్లు వైజయంత్, నరేష్, సురేష్, కిరణ్, రాయలింగు, కృష్ణ, రాం రెడ్డి, కుమారస్వామిలు పాల్గొన్నారు.

## చేసిన సేవకు సత్కారం



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

నాగులవంచ గ్రామ పంచాయితీ సెక్రటరీ రేణుక బదిలీపై వెళుతున్న సందర్భంగా గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ నాగులవంచ గ్రామ అఖిలపక్ష నాయకులు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగులవంచ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సిలువేరు సైదులు, రైతు నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కొండ గోపీ, టిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కొల్లిబాబు ,పంచాయతీ సిబ్బంది పణిరాజు, దేశ బోయిన కొండలరావు,ఎస్ కే భాష,కంభంపద్మ, కందిమళ్ళబుచ్చిబాబు, మందరాజ్కుమార్,పడిశాలగోపి,తురక.వెంకటేష్, ఓర్సుపుష్ప, పడిశాలయశోద, శెట్టిపోగునరేష్ తదితరులు పాల్గొన్నారు .

## వక్స్ సవరణలచట్టాన్ని కేంద్రం ఉపసహరించుకోవాలి

కాంగ్రెస్ మునుగోడునియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి. రహీం షరీఫ్



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గంమైనార్టీ నాయ కుడు యండి రహీంషరీఫ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్స్ సవరణల చట్టం రాజ్యాంగవ్యతిరేక మనిమత స్వేచ్ఛలో జోక్యం కలిగస్టుది. వక్స్ బోర్డుస్వతంత్రను దెబ్బ తీస్తుంది అనిఅన్నారుఈచట్టం మైనార్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తుందని అందుకే కేంద్ర ప్రభుత్వం ఈచట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వని డిమాండ్ చేశారు.

## రాహుల్ గాంధీని దేశ బహిష్కరణ చేయాలి



బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ రెడ్డి హెచ్చరిక

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు బీజేవైఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను స్థానిక నిఖిల్ సాయి చౌరస్తాలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సతీష్ రెడ్డి మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందు నుంచి కూడా వారి వక్ర బుద్ధిని ప్రదర్శించడం, అందులో భాగంగా రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో భారత దేశం పరువు తీసేలా మాట్లాడుతున్నారని అన్నారు. గత 10సంవత్సరాల నుంచి దేశం ముందుకు పోవడం లేదని మాట్లాడటం వారి అహకారానికి నిదర్శనం అన్నారు. దేశం పరువు తీసేలా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని దేశం నుంచి రాహుల్ గాంధీని బహిష్కరించాలని అన్నారు. భారత దేశం గురించి హిందుత్వం గురించి ఎవరు మాట్లాడిన సహించం రాహుల్ గాంధీ వ్యాఖ్యలు, కలిస్తాన్ వెర్పాటు చేస్తూనా వాదులకు మద్దతు తెలుపుతూ దేశాన్ని విభజించే విదంగా వాక్యాలు ఉన్నాయని అన్నారు. వెంటనే భారత దేశ ప్రజానికకి సమాధానం చెప్పాలని అన్నారు. అదే తెలంగాణలో కాంగ్రెస్, టిఆర్ఎస్ ఒకటే అన్నారు. అందుకే తెరాస ఎమ్మెల్యే లను కాంగ్రెస్ లోకి చేర్చుకుంటున్నరని అన్నారు. ఈ కార్యక్రమంలో 35 కార్పొరేటర్ ఎర్రం సుదీర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్నాటి కార్తీక్, యాదల నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆమందు విజయ్ కృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ చిరంజీవి, ఐటీ సెల్ అధ్యక్షుడు విపుల్ రావు, బీజేవైఎం నాయకులు కిరణ్, శ్రీకాంత్ దండు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వినాయక నిమజ్జనం



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

శ్రీ వినాయక విజయోత్సవ మరియు నిమజ్జనం నాగులవంచ గ్రామము లోని జంగాల కాలనీ మహా భక్తులు వినాయక పూజా కార్యక్రమాలను ఐదు రోజులు నిర్వహించటం జరిగినది. ఈ పూజా కార్యక్రమంలో బ్రహ్మశ్రీ సామాన్లు రెబ్బలపల్లి రమేష్ చారి పూజా కార్యక్రమాలను నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో పెద్దలు ఆలస్యం బసవయ్య, మద్దినేని వెంకటేశ్వర్లు ,ఏటుకూరి బాబు, పోలూరి ప్రభాకర్, రామకృష్ణ, నాయుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొని కమిటీ వారిని అభినందించారు.

## గణేష్ మండపం వద్ద అన్న ప్రసాద వితరణ మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని బరంగేడిగి గ్రామంలో గురువారం గణేష్ మండపం వద్ద అన్నప్రసాద వితరణ మహోత్సవాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన దాబా గణేష్ మండలి వారి ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం చేశామన్నారు. ఈ సందర్భంగా గణేష్ మండపం వద్ద గురువారం అన్నప్రసాద వితరణ మహోత్సవం నిర్వహించారు. ఘనంగా గణపయ్యకు పూజలు నిర్వహించి వీడ్కోలు పలికామని, రాబోయే సంవత్సరంలో త్వరగా రావాలని కోరుకున్నామన్నారు. అందర్నీ వినాయకుడు చల్లగా చూడాలని వేడుకున్నామన్నారు. ఐదు రోజులపాటు ఉదయం, సాయంత్రం, రాత్రివేళ ప్రత్యేక పూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగ రాజేష్, చింతల చంద్రశేఖర్, బాలయ్య, సిద్దయ్య, సాయిలు, హనుమంతరావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, తదితరులు, పాల్గొన్నారు

## ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో దిలీప్‌పై విచారణకు ఎక్సైజ్ డీసీ ఆదేశం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నగర ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో దిలీప్ పై విచారణ చేపట్టాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్‌హెచ్‌వోపై ఎక్సైజ్ సూపరిండెంట్ మల్లారెడ్డిని విచారణ చేపేట్టాలని ఈ ఉత్తర్వులలో పేర్కొన్నారు. డిపో విచారణలో ఆలస్యంతోపాటు ఎస్‌హెచ్‌వోపై అరోపణల పై విచారించాలని ఈనెల 9న ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విచారణ పూర్తి చేసి ఏడు రోజులలో నివేదికను అందించాలని ఎక్సైజ్ ఈఎస్‌కు ఆదేశించారు. ఎస్‌హెచ్‌వోపై నగరం నుంచి రాష్ట్ర ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు వెళ్లినట్లు తెలిసింది.

# కౌశిక్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం





మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డి.విటల్ రావు

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

307 సెక్షన్ కింద గాంధీ గుండాలను అరెస్టు చేయాలని, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై అరికెపూడి గాంధీ గుండాలు హైదరాబాదులోని తన నివాసంలో దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ జడ్పీ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు ఖండించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అరికెపూడి గాంధీకి పిఏసి చైర్మన్ ఇచ్చినందుకు కౌశిక్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకుడు అయితే బిఆర్ఎస్ పార్టీ భవనానికి రావాలని సవాల్ విసరడంతో 30 మంది గుండాలతో ర్యాలీగా వచ్చి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని హెచ్చరించారు. అలసత్వం ప్రదర్శించిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ రౌడీల దౌర్జన్యం, ఈ రోజు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై జరిగిన దాడులు రేవంత్ రెడ్డి సర్కారు దురాగతాలకు నిదర్శనమని ఆయన అన్నారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా అని నిలదీశారు. కూకట్ పల్లి నుంచి గూండాలు, రౌడిసీటర్లతో కలిసి 20 కార్లలో అరికేపూడి గాంధీ మిట్ట మధ్యాహ్నం వీధుల్లో స్వైరవిహారం చేస్తూ కౌశిక్ రెడ్డి పై హత్యాయత్నం చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని నిప్పులు చెరిగారు. గాంధీ వెనుక పెద్ద అస్త్రం ఉందని, ఆ అస్త్రం ప్రమేయంతోనే ఎమ్మెల్యే పై దాడి చేయడం జరిగిందన్నారు. కెసిఆర్ తెలంగాణ ప్రభుత్వంలో పది సంవత్సరాలపాటు పచ్చగా ఉందని అన్నారు. కొత్తగా కాంగ్రెస్ పాలనలో రౌడీ రాజ్యం, రాజకీయ రౌడీయిజం బట్టబయలు అవుతుందని అన్నారు. ఎక్కడ చూసినా దాడులు చేస్తూ రెచ్చిపోతున్న కాంగ్రెస్ నాయకుల పాలనను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ నూడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ శంకర్, రాష్ట్ర యువజన నాయకుడు దాదన్నగారి సందీప్ రావు, ఎనగందుల మురళి, కాళీ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ సాగర్ చెరువులో స్కూటీ లభ్యం.. యజమానికి అప్పగింత..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



చోరీ చేసిన స్కూటీ పంక్చర్ కావడంతో చెరువులో విడిచిపెట్టిన ఘటన ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎడపల్లి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతానికి చెందిన రాజా చక్రవర్తి అనే రైతు తన స్కూటీపై పశువులకు మేత కోసం దుబ్బ శివారులోని వ్యవసాయ క్షేత్రాలకు వెళ్ళాడు. రోడ్డుపై పార్కు చేసి పచ్చి గడ్డి కోసేందుకు వెళ్లగా గుర్తుతెలియని వ్యక్తి స్కూటీని దొంగిలించుకొని వెళ్ళాడు. అయితే తన స్కూటీ చోరీకి గురైందని పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసాడు. అయితే స్కూటీ పంక్చర్ కావడంతో దొంగిలించిన వ్యక్తి జానకంపేట్ గ్రామ శివారులోని అశోక్ సాగర్ చెరువు వద్ద నీటిలో వదలి వెళ్ళాడు. సమాచారం అందుకున్న ఎడపల్లి పోలీసులు అక్కడికి చేరుకొని స్కూటీని చెరువులో నుండి బయటకు తీసి వాహనం రిజిస్ట్రేషన్ నెంబరు ఆధారంగా వాహన యజమానికి సమాచారం అందించి అతనికి వాహనాన్ని అప్పగించారు.

## అధికార పార్టీ కార్యకర్తల మధ్య ఘర్షణ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలో అధికార పార్టీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. బుధవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం నాయకుల పై ఎమ్మెల్యే వర్గం నాయకులు ,కార్యకర్తలు దాడులకు పాల్పడ్డారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భీమశంకర్, అతని ఎనిమిదేళ్ల కొడుకు పై వర్ణికి చెందిన మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొడుకుల తో పాటు శ్రీనగర్ ,నెహ్రూ నగర్, గ్రామాలకు చెందిన కొందరు కార్యకర్తలు దాడి చేశారు .ఈ విషయమై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళ్ళగా అక్కడ కూడా వారిపై దాడికి దిగారు. ఇరు వర్గాల మధ్య ఘర్షణతో వర్ని మండల కేంద్రంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
13-09-2024


## 14న అండర్-19 బాలుర క్రికెట్ క్రీడాకారుల ఎంపిక



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14న స్థానిక గవర్నమెంట్ గిరిరాజ్ కళాశాలలో ఉదయం 10 గంటలకు అండర్ 19 బాలుర క్రికెట్ క్రీడాకారుల ఎంపిక నిర్వహించనున్నట్లు నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి వెంకట్ రెడ్డి తెలిపారు. క్రీడాకారులు 16 సంవత్సరాలు పైబడి 19 సంవత్సరాల లోపల ఉన్నవారు అర్హులన్నారు.. ఎంపికలలో పాల్గొనే క్రీడాకారులు తమ వెంట ఆధార్ కార్డు, పదవ తరగతి మెమో, లేదా వయసు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలని సూచించారు. ఎంపిక పోటీలలో ప్రతిభ నైపుణ్యం కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈనెల 20న వరంగల్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు కోచ్ సురేష్ బాబు తెలిపారు. వీరికి ఈనెల 14 నుంచి 19 వరకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మిగతా వివరాల కోసం కోచ్ సురేష్ బాబు ను 9849202586 నంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

# గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంతాలు





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పోషణ మాసంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఎడపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంతో పాటు, జైతపూర్,జమ్లం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈమేరకు గర్భిణీ మహిళలకు నూతన వస్త్రాలను, పండ్లను బహూకరించారు. పోషకాహార లోపం వల్ల గర్భవతులకు, బాలింతలకు కలిగే నష్టాలపై ఐసీడీఎస్ సూపర్వైజర్ , ఎడపల్లి మండల వైద్యాధికారి షాహిస్తా ఫిర్దౌస్ లు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...గర్భిణీ మహిళల్లో, బాలింతల్లో ఐరన్ మరియు కాల్షియమ్ లోపాల వల్ల కలిగే అనర్థాలు, ఆకుకూరల ప్రాముఖ్యత, సమతుల్య పోషక ఆహారం తీసుకోవడంతో కలిగే లాభాలపై వారికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,గర్భిణీ మహిళలు చిన్నారులు పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి గ్రామ సెక్రెటరీ నాగ రాజు, అంగన్వాడి టీచర్లు, హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎంలు, ఆశాలు, మహిళలు పాల్గొన్నారు.

# వెంగళరావు ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే జారే





**34 కోట్లతో వెంగళరావు ప్రాజెక్టు అలుగు నిర్మాణానికి ప్రతిపాదనలు**

**10 లక్షల రూపాయలతో గండికి తాత్కాలిక మరమ్మత్తులు**

**వచ్చే వర్షాకాలం నాటికి పూర్తి స్థాయిలో అలుగునిర్మానం**

టైమ్స్ అఫ్ వార్త-చంద్రుగొండ

భారీ వర్షాలతో వెంగళరావు ప్రాజెక్టు కుడి కాలువకు పడిన గండిని రూ 10 లక్షల రూపాయలతో తాత్కాలిక మరమ్మత్తులు చేయిస్తున్నట్లు అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వెంగళరావు సాగర్ ప్రాజెక్టు కుడికాలువకు భారీ గండిపడటంతో ప్రాజెక్టులో నీళ్లు వృధాగా పోతున్నాయి. ఇదే విషయాన్ని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గండి పడిన ప్రదేశాన్ని గురువారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మూడు సంవత్సరాల క్రితం వెంగళరాయ సాగర్ ప్రాజెక్టుకు అలుగు కోతకు గు రై పూర్తిస్థాయిలో కొట్టుకుపోవడం జరిగిందన్నారు. అలుగు నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను అంచనాలు వేయగా రూ 34 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని ఇదే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించిందన్నారు. త్వరలోనే ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే టెండర్లు పిలిచి పనులను వచ్చే వర్షాకాలం నాటికి పూర్తి చేస్తామన్నారు. ప్రస్తుతం కుడికాలు పడ్డ గండిని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పది లక్షల రూపాయలతో తాత్కాలిక పనులను నేటి నుండే చేపట్టడం జరిగిందన్నారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని అలుగును పూర్తిస్థాయిలో నిర్మించి రైతులకు ఎలాంటి నష్టం లేకుండా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఐబి ఈఈ అర్జున్ డిఈ కృష్ణ, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణ, బడుగు శంకర్, ఫజల్ బక్షి, ఎస్కే ఇమ్రాన్, సంకా శంకర్, శివ, భద్రయ్య, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## సేవా గణపతికి ఘనంగా కుంకుమార్చన



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో సేవా గణపతిని నెలకోల్పుకోని సేవా గణపతి ఉత్సవ కమిటీ నిర్వహణలో 3వ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తుంది. నవరాత్రుల్లో భాగంగా 6వ రోజు పూజా కార్యక్రమాల్లో భాగంగా సేవా గణపతికి కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కోరికలు తీర్చే సేవా గణపతిగా స్వామి వారిని 9 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు, ఈ కుంకుమార్చన కార్యక్రమంలో సుహాసినులు ఎక్కువ సంఖ్యలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గం, కార్యవర్గ సభ్యులు పాల్గోన్నారు.

# పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం వహించవద్దు





టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

మండలంలోని ప్రతి గ్రామం, వార్డు లలో పారిశుద్ధ్య పనుల నిర్వహణలో అలసత్వం వహించవద్దని మండల ప్రత్యేక అధికారి, ఉద్యానవన శాఖ అధికారిని అనిత, మండల ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు. గురువారం మండలంలోని బొక్కల గుట్ట, పులిమడుగు, అందుగుల పేట గ్రామపంచాయతీలలో పర్యటించి, పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించి, పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. పారిశుద్ధ పనుల్లో భాగంగా మొదలు మురికి కాలువలు పూడికాలు తీత పనులు నిర్వహించారు అదేవిధంగా ప్రజలకు వ్యక్తిగత పరిశుద్ధ గురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రత్యేక అధికారి అనిత, ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్ మాట్లాడుతూ, వర్షాకాలం విషజ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించవద్దని, పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా, దోమల కాటుకు గురికాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా మండలంలోని చిర్రకుంట గ్రామపంచాయతీలో మెడికల్ క్యాంపు నిర్వహించి, ఫీవర్ సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికి వెళ్లి, గ్రామంలో జ్వర పీడిత బాధితుల వివరాలను నమోదు చేసుకున్నారు. ఉచిత వైద్య శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల కార్యదర్శులు విద్యాలత, సురేష్, వీరేందర్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బాన్సువాడలో కత్తిపోట్లు..కలకలం..



**మద్యం మత్తులో తల్వార్‌తో స్నేహితుడు పై దాడి.. తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలింపు..**

టైమ్స్ ఆఫ్ వార్త -బాన్సువాడ

బాన్సువాడలో కత్తిపోట్లు కలకాలం సృష్టించింది. ఇద్దరు స్నేహితులు పీకల వరకు మద్యం సేవించి, నడిరోడ్డుపై తోటి స్నేహితులపై తల్వార్ తో దాడి చేశారు. ఈ ఘటనలో ఒక వ్యక్తి తీవ్ర గాయాలకు గురయ్యారు. వందలాది మంది చూస్తుండగా తల్వార్ తో దాడి చేయడం బాన్సువాడ పట్టణంలో కలకాలం రేపింది .సంఘటన వివరాల్లోకి వెళితే బాన్సువాడ పట్టణంలోని తాడుకోల్ రోడ్డులో గల మధురాలయ బార్లో సంజు, సోను సింగ్ లు అతిగా మద్యం సేవించి ఒకరినొకరు వాగ్వాదానికి దిగారు. తర్వాత బార్ నుండి బయటకు వచ్చి మళ్లీ గొడవపడి సోను సింగ్, సంజు పై తల్వార్ తో దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో సంజీవ్ కుడి చేయికి బలమైన గాయాలు అయ్యాయి. సంజీవ్ ను వెంటనే బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేసి, మెరుగైన చికిత్స కొరకు నిజాంబాద్ జిల్లా కేంద్రం ఆసుపత్రికి తరలించారు. సోనీ సింధు లను పోలీసులు అదుపులో తీసుకున్నారు. సంఘటన విషయమై సమగ్ర స్థాయిలు విచారణ చేపట్టి, దోషులను గుర్తించి, బాధితునికి న్యాయం చేస్తామని పోలీసు వర్గాలు తెలిపాయి .



## వినాయక నిమజ్జనాన్ని జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించు వినాయక శోభయాత్ర, నిమజ్జనానికి ప్రతి ఒక్కరు సహకరించి, జయప్రదం చేయాలని మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, మండల తహశీల్దార్ సతీష్, ఎలక్ట్రికల్ ఏఈ ఎస్టి మల్లేశం, పురోహితులు గోవర్ధనగిరి అనంతచార్యులు, కృష్ణ చైతన్య ఆచార్యులు తెలిపారు. హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానంలో పట్టణ పరిధిలోని అన్ని వినాయక మండపాల సభ్యులచే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు మాట్లాడుతూ, వినాయక నిమజ్జన మహోత్సవాన్ని సెప్టెంబర్ 16న సోమవారం నిర్వహించుకోవాలని సూచించారు. వినాయకుని శోభాయాత్రలో, నిమజ్జనంలో మద్యం సేవించి పాల్గొనవద్దని, నిమజ్జనానికి చిన్న పిల్లలను తోడుకొని వెళ్లొద్దని తెలిపారు. అదేవిధంగా రెచ్చగొట్టే విధంగా, కవ్వింపు చర్యలకు పాలపాడవద్దన్నారు. పట్టణ మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వినాయక మండపాల వద్ద ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మండపాల వద్ద నిర్వహించూ అన్న ప్రసాద వితరణకు సైతం మున్సిపల్ సిబ్బంది సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఇంకేమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు వినాయక శోభాయాత్రలో రోడ్డుపై గల గుంతలతో ఇబ్బంది కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా, తాత్కాలికంగా మరమ్మతులు నిర్వహించి, గుంతలను పూడుస్తామన్నారు. ఎలక్ట్రికల్ ఏఈ ఎస్టి మల్లేశం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వినాయక మండపాలకు ఉచితంగా విద్యుత్తును అందజేస్తుందని, మండలి నిర్వాహకులు విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని సూచించారు. పురోహితులు గోవర్ధనగిరి అనంతాచార్యులు, కృష్ణ చైతన్య ఆచార్యులు మాట్లాడుతూ, వినాయక నవరాత్రి విశిష్టతను, ప్రాముఖ్యతను వివరిస్తూ, పండుగను భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. పట్టణ పరిధిలో 142 వినాయక మండపాలు ఏర్పాటు చేసి, అత్యంత వైభవంగా వినాయక నవరాత్రి మహోత్సవాలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పలువులు మండలి నిర్వాహకులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, పురోహితులు నరసింహా చారి, అజయ్ చారి, వినాయక మండలి నిర్వాహకులు, పట్టణ పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్స్‌వాడ నియోజకవర్గం నస్రుల్లాబా మండలంలో దుర్కి గ్రామంలో గురువారం యువ యూత్ గణేష్ మండలి అధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ మహోత్సవ వేడుకల్లో ముఖ్య అతిది గా హాజరైనతెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్ రాజ్ . ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం తరుపున శాలువ, పూలమాల, జ్ఞాపికతొ ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్యామలమోహన్ ,ప్రకాష్,యువకులు యూత్ సభ్యులు, మండపం నిర్వాహకులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (13-09-2024)MAD_times of varha main (13-2).qxd 9/13/2024 6:40 AM Page 5



## సతీసమేతంగా మల్లికార్జున్ ఖార్గేను కలిసిన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కుటుంబ సమేతంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఈనెల 15వ తేదీన టిపిసిసి అధ్యక్షునిగా భాద్యతలు చేపడుతున్న సందర్భంగా గాంధీ భవన్ లో నిర్వహిస్తున్న కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానాన్ని అందజేస్తూ కోరారు.

# న్యాయవాదిపై భౌతిక దాడిని తీవ్రంగా ఇస్తున్నాం

### నవతే జగన్ మోహన్ న్యాయవాదిగా అనర్హుడు

### నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, న్యాయవాది వసంత్ రావు పై భౌతిక దాడి చేసిన జగన్ మోహన్ నవతే తీరును బార్ అత్యవసర సమావేశంలో పలువురు సీనియర్ న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్ న్యాయవాదులు ఎర్రం గణపతి, శ్రీహరి ఆచార్య, పిట్లం శ్రీనివాస్, పరుచూరి శ్రీధర్, కృపాకర్ రెడ్డి తదితరులు మాట్లాడుతు జిల్లాకోర్టు ప్రాంగణంలో న్యాయవాదిపై దాడిని న్యాయవాదులపై దాడిగా వారు అభివర్ణించారు. జగన్ మోహన్ నవతే న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయకుండా తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉత్తర్వులు ఉన్నాయని వారు తెలిపారు. అలాంటి వ్యక్తి కోర్టు పరిధిలో ఉండి చట్ట విరుద్ధంగా వ్యవహరించడం చాలా పెద్ద తప్పిదంగా వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ నవతే వ్యవహార శైలిని బార్ కౌన్సిల్ దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. అనంతరం బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ జరిగిన సంఘటనపై ముగ్గురు సీనియర్ న్యాయవాదులతో ఒక కమిటీని నియమించామని, వారు నివేదికను సమర్పించగానే జగన్మోహన్ నవతే పై మరిన్ని కఠిన చర్యలు తీసుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ కు పిర్యాదు చేస్తామని తెలిపారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ సభ్యత్వం నుంచి సస్పెన్షన్ చేస్తు తదుపరి క్రమ శిక్షణ చర్యల కోసం ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. గత ఫిబ్రవరి నెల నుంచి న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయకుండా జగన్మోహన్ నవతే పై ఉత్తర్వులు ఉన్నాయని వీటిని కక్షిదారులు గమనించాలని కోరారు. అతను కోర్టు ఆవరణలో బాధ్యతాయుతమైన బార్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు పై దాడి చేసి గాయ పర్చడం, కులం పేరుతో దూషించడం, అవమానించడం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుని తదుపరి చర్యలకు సన్నద్ధం అవుతున్నట్లు జగన్ మోహన్ గౌడ్ తెలిపారు.

## కేంద్రప్రభుత్వ కుట్రలను వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

కేంద్ర ప్రభుత్వం లేబర్ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేస్తున్న పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే కుట్రలను తిప్పి కొట్టాలని,కార్మిక వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు బి మల్లేష్ పిలుపునిచ్చారు. ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలోని గురువారం ఐఎఫ్టియు- ఏఐఎఫ్టియుల ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈసందర్భంగా ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు బి మల్లేష్, ఏఐఎఫ్టీయూ జిల్లా నాయకులు ఎంబ లింగంలు మాట్లాడుతూ... భవన నిర్మాణ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు,లేబర్ కార్డులను పొందిన వారికి కేంద్ర ప్రభుత్వం లేబర్ సంక్షేమ బోర్డు ద్వారా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆరు లక్షల రూపాయలు,సాధారణంగా మరణిస్తే ఒకలక్ష రూ.30 వేల అందజేస్తుందన్నారు. కార్మికుల పిల్లల వివాహాలు చేస్తే వివాహ కానుక కింద రూ.30 వేలు,ఆడపిల్లల కాన్పులకు రూ.30 వేలు మంజూరు చేస్తుందన్నారు.ఈ చెల్లింపులకు గాను కార్మికులు నిర్మిస్తున్న ఇండ్లు, భవనాలతో పాటు ఇతర నిర్మాణాల నుండి పన్నులు వసూలు చేసి వాటి నుండి చెల్లిస్తుందన్నారు. అయితే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రస్తుతం కొనసాగుతున్న విధానానికి స్వస్తి పలికి ఓపెన్ టెండర్ల ద్వారా ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పి ప్రభుత్వం తన బాధ్యతనుండి తప్పుకోవడమే కాకుండా ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభాలను కట్టబెట్టడానికి భవన నిర్మాణ కార్మికులకు నష్టాలను చేకూర్చేందుకు ప్రయత్నం చేస్తున్నదని వారు మండిపడ్డారు. దీంతో ప్రస్తుతం కొనసాగుతున్న విధానాన్నే అమలు చేయాలంటూ,లేబర్ కార్యాలయాలలో సిబ్బందిని అవసరం మేరకు భర్తీ చేయాలని ఐఎఫ్టీయూ- ఏఐఎఫ్టియుల ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి కే.రవి, పిఓడబ్ల్యు బోధన్ పట్టణ అధ్యక్షురాలు నాగమణి, బోధన్ పట్టణ నాయకురాలు శాంతాబాయి, విట్టల్, రహీం, రాములు, బుచ్చిరెడ్డి, రజాక్, తదితరులు ఉన్నారు.

## వెల్ఫేర్ బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు స్కీంలను ఇన్యూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని, ప్రభుత్వమే బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం జిల్లా కమిటీగా కార్మిక శాఖ సహాయ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం. ముత్తెన్న, ఎం. సుధాకర్ మాట్లాడుతూ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి అమలు చేస్తున్న ప్రమాదబీమా రూ.6,30,000 నుంచి రూ.5 లక్షలకు తగ్గించి సహజ మరణం బీమా రూ.1,30,000/-లు, శాశ్వత అంగవైకల్యం రూ.5 లక్షలు, పాక్షిక అంగవైకల్యం రూ.4 లక్షలు ఈ సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించి ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకోవాలని చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ లేకుండానే అసత్యాలతో బోర్డు ఆమోదంతోనే టెండర్లను పిలుస్తున్నట్లు ప్రకటించిండం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో 25 లక్షల మంది భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మికులు ఉంటే, 15.9 లక్షల మంది బోర్డులో రెన్యూవల్ చేసుకున్న వర్కర్స్ మాత్రమే ఉన్నట్లు చూపారన్నారు. వెల్ఫేర్ బోర్డు నిధులను బిల్డింగ్ కార్మికులకు అందకుండా చేసి, కాకులను కొట్టి గద్దలకు వేసిన చందంగా ఉన్నదన్నారు. భవన నిర్మాణ కార్మికుల కడుపు కొట్టి పెద్ద పెద్ద ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టటం కోసమే ప్రభుత్వం టెండర్లకు పిలుస్తున్నదని ఆరోపించారు. ఇన్స్యూరెన్స్ కంపెనీలకు ఇవ్వటం వలన నేడు కార్మికులకు వస్తున్న స్కీములు అందకుండా పోతాయన్నారు. చిన్న చిన్న కారణాలు చూపి తప్పులు వెతికి కార్మికులకు నష్టపరిహారాలు అందకుండా చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న వెల్ఫేర్ బోర్డు నిధులను బడా ఇన్స్యూరెన్స్ కంపెనీలకు దోచీపెట్టడం, అధికారుల కమీషన్ల కోసమే కట్టబెడుతున్నారని ఆరోపించారు. కార్మికుల సంక్షేమ పథకాలు ఇన్స్యూరెన్స్ కంపెనీల లాభాల కోసం కాకుండా కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టీ.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. నరేందర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం. వెంకన్న, డి. రాజేశ్వర్, జిల్లా నాయకులు సాయరెడ్డి, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం దగ్గర ప్రత్యేక పూజలు.. అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మత్స్యగిరి కాలనీవాసులు



టైమ్స్ ఆఫ్ వార్త -వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా మత్స్యగిరి కాలనీలో. గణేష్ మండపం దగ్గర ఎంపీడీవో బండి జితేందర్ రెడ్డి ఝాన్సీ. అనంత ఆచార్యులు పంతులు నందిని. ఓర్సు అంజయ్య మంగ. ఓర్సు మనోజ్ శ్రావణి. కుటుంబ సభ్యులు పాల్గొని. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ మహారాజు కి ప్రత్యేక కుంకుమార్చన మరియు హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించిన్నారు. ఈ పూజా కార్యక్రమంలో కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినారు.

### బోడిగే నరసింహ సహకారంతో

## దుర్గమ్మ గుడి నుండి ముత్యాలమ్మ గుడి వరకు ఏడు నూతన స్తంభాలు ఏర్పాటు



టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

లింగరాజుపల్లి గ్రామంలో గ్రామ దేవత దుర్గమ్మ గుడి నుండి ఎస్సీ వాళ్ళ ముత్యాలమ్మ గుడి వరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడిగె నరసింహ గౌడ్ సహకారంతో. ఏడు కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధమల్ల నరసింహ బొడ్డుపల్లి వెంకటేశం గంగదారి యాదయ్య బొడిగె వెంకటేశం నీళ్ల పాండు గంగదారి భాషయ పెదగొని రాజు బొడ్డుపల్లి మహేష్ పులి కృష్ణ యూత్ అధ్యక్షులు పాముకుంట్ల భాస్కర్ కదిరేణి రాజయ్య కదిరేని శీను కలిమేర కాశయ్య కలిమేర బిక్షపతి కలిమేర రాములు కలిమేర ఎల్లయ్య ఎర్ర మహేష్ కమిటీ సభ్యులు అందరు పాల్గొనడం జరిగిందిలి

## తీర్పును పూనఃపరిశీలించాలి



టైమ్స్ అఫ్ వార్త-చంద్రుగొండ

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పునః పరిశీలించుకోవాలని మాల మహానాడు విజ్ఞప్తి చేస్తుంది. గురువారం మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ను కలిసి ఎస్సీ వర్గీకరణ వల్ల దళితులకు ఎదురయ్యే సమస్యలను వినతి పత్రం రూపంలో ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ సభ్యులు బాలకృష్ణ మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగానికి లోబడి ఇవ్వలేదని. ఆర్టికల్ 341ను యధావిధిగా కొనసాగించి పెరిగిన షెడ్యూల్డ్ కులాల జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలన్నారు. అలాగే ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించి ఎస్సీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. సమగ్రమైన షెడ్యూల్డ్ కులాల జనాభా లెక్కలు ప్రభుత్వం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల నాయకులు దాసరి రామారావు, బడుగు గణేష్, బడుగు సురేష్, బేతి నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

### 7గురు పేకాటరాయుల అరెస్ట్

### 8,700 రూపాయల నగదు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ లో బోరిగం వెంకటేశ్వర్లు నివాసంలో కొంతమంది అక్రమంగా పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు, పట్టణ పోలీస్ సిబ్బంది దాడి చేసి,డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్న 7గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి ఐదు సెల్ ఫోన్లు, 8,700రూపాయల నగదును స్వాధీనం చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, టాస్క్ ఫోర్స్ పోలీస్ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలోని రాజీవ్ నగర్ లో బోరిగం వెంకటేశ్వర్లు నివాసంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న విశ్వసినీయ సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో అక్కడికి వెళ్లి,పేకాట ఆడుతున్న 7గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో ఇంటి యజమాని, పట్టణ వ్యాపారి బోరిగం వెంకటేశ్వర్లు, పట్టణ వ్యాపారులు రాచర్ల అనిల్ కుమార్, రాకం సంతోష్, సింగరేణి ఉద్యోగి కల్కోటి శంకర్, వ్యాపారులు రాచర్ల రవికుమార్, జక్కని సత్యం, ఈగ రవి కిరణ్, ఎర్రం రాజన్నలు కలరు. వీరి వద్ద నుండి 8700 రూపాయల నగదు ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని, నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పోలీసులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అరికట్టడానికి, శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉన్నారన్నారు. గ్రామాలలో, పట్టణాలలో, ఫాం హౌస్ లలో, ఇళ్లల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం, మరే ఇతర కార్యక్రమాలు ఎవరైనా నిర్వహించాడు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పట్టణ ఎస్ఐ 8712656570, సిఐ 8712656569 ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# వందే భారత్ రైలుకు మంచిర్యాలలో హాల్టింగ్ ఇవ్వాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

సికింద్రాబాద్-నాగపూర్ ల మధ్య సెప్టెంబర్ 15న ప్రారంభమయ్యే వందే భారత్ రైలుకు మం చిర్యాల రైల్వే స్టేషన్లో హాల్టింగ్ ఇవ్వాలని బిజెపి నేత, పెద్దపల్లి మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ లు కోరారు. ఈ మేరకు గురువారం సికిం ద్రాబాద్ రైల్వే నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో సైతం త్వరలో ప్రారంభ మయ్యే వందే భారత్ రైలు గురించి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, రైల్వే బోర్డ్ చైర్మన్ లను కలిసి, మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ రైలును ఆపాలని వినతిపత్రం అందజే యడం జరిగిందని గుర్తు చేశారు. రైల్వే శాఖ ఇటీవల విడుదల చేసిన హాల్టింగ్ జాబితాలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నుండి ఒక్క రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ లేదని తెలిపారు. రైల్వేకు అత్యధిక ఆదాయం ఇస్తున్న మంచిర్యాల రైల్వే స్టేషన్లో వందే భారత్ రైలును నిలపాలని కోరారు. మంచి ర్యాల నుండి వ్యాపార నిమిత్తం అత్యధిక వ్యాపారస్తులు నాగపూర్, హైదరాబాద్ కు ప్రయాణం చేస్తూ ఉంటారని, తప్పనిసరిగా మంచిర్యాలలో వందే భారత్ రైలును నిలవాలని కోరారు.

## కాంగ్రెస్‌లో చేరిన టిఆర్ఎస్ నాయకులు



**పార్టీలోకి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలోని పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జక్రాన్ పల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామం నుంచి మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సాయి రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ పద్మశాలి సంఘం మండల అధ్యక్షు శ్రీపతి శేఖర్ భారత రాష్ట్ర సమితి పార్టీని వీడి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి చేనేత కార్మికులకు రుణమాఫీ చేసినందుకుగాను పలు అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఆయన వివరించారు. ఆయనతోపాటు పార్టీ అధ్యక్షుడు పోతే గంగాధర్, ఉపాధ్యక్షుడు గూడ సాగర్, కోశాధికారి రణధీర్, ప్రధాన కార్యదర్శి ఉత్తునూరు గంగాధర్, సలహాదారులు మాదర్ సురేష్, సయ్యద్ సాదిక్, గోడ ప్రణీత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఊర చెరువు భూమిని కాపాడాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రికి వెళ్లే దారిలో గల ఊర చెరువు అక్రమాలకు గురై, అక్రమ నిర్మాణాలు జరిగాయని, వెంటనే చెరువు ఎఫ్టిఎల్ గుర్తించి, హద్దులు ఏర్పాటు చేసి, అక్రమ నిర్మాణాలు తొలగించి, చెరువు భూమిని కాపాడాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) చెన్నూరు నియోజకవర్గ కన్వీనర్ ముల్కల్ల రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు నకు బిఎస్పీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, చెరువు భూమిని కాపాడని పక్షంలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు బోర్లకుంట రాజలింగు, పి శ్రీనివాస్, కే విశ్వనాథం లు పాల్గొన్నారు.

## ఏచూరి జీవితం ప్రజలకే అంకితం

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



ఎంతో ఉన్నత చదువులు చదివి, విద్యార్థి నుండే వామపక్ష విద్యార్థి ఉద్యమాలవైపు ఆకర్షించబడి, 5 దశాబ్దాల క్రితం సిపిఎం పార్టీలో చేరి, ప్రజాసేవకే ఏచూరి తన జీవితాన్ని అంకితం చేశారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సబ్బని కృష్ణ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిపిఎం జాతీయ కార్యదర్శిగా మూడుసార్లు ఎన్నుకోబడి, దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా సోషలిజం, కమ్యూనిజం రావాలని, ఎన్నో అలుపెరగని పోరాటాలు చేస్తూ, నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు ఏచూరి తన జీవితం ప్రజలకే అంకితం చేస్తూ పనిచేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. కమ్యూనిస్టు మేధావి, సైద్ధాంతిక వేత్త, పోరాటాల వెలుగు, ప్రజల మనిషి ఏచూరి మరణం పట్ల సంతాపం తెలుపుతూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పంట చేనులను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

మండలంలోని అందుగులపేట గ్రామంలో గురువారం మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు కనకరాజు, ముత్యం తిరుపతి లు గ్రామ రైతులతో కలిసి ప్రతి, మిరప పంట చేను లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పత్తిలో బ్యాక్టీరియా, ఆకుపచ్చ తెగులు, రసం పీల్చు పురుగు నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. చేనులలో అధిక వర్షాలకు నీరు నిల్వకుండా కాలువలు ద్వారా తీసివేయాలన్నారు. అదేవిధంగా మిరప పంటలో పై ముడుత, కింది ముడుత నివారణకు రోగార్ లేదా డైఫెంతురాన వంటి మందులు వేప నూనెతో కలిపి పిచ్చుకారి చేసుకోవాలని, ఆంత్రాక్నోస్ ఆకుపచ్చ తెగులు నివారణకు అజాక్సిస్ట్రోబిన్ లేదా మంకోజెబ్ వంటి మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు హనుమంత రెడ్డి, ఆశిరెడ్డి, వెంకటరెడ్డి, మహేష్ లు పాల్గొన్నారు.

# నేర నిరూపణలో కీలకంగా సీసీ కెమెరాలు

**బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



నేర నిరూపణలో సీసీ కెమెరాలు చాలా కీలకంగా పనిచేస్తాయని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా బెల్లంపల్లి 2 టౌన్ పోలీసులు సీసీ కెమెరాల ఉపయోగం, అవసరం పై అవగాహన కల్పించగా, జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని బైక్ షోరూంలా యజమానుల సహకారంతో పట్టణంలోని కాల్ టెక్స్ వంతెన పై ఆరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటిని గురువారం బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, బైక్ షోరూంల యజమానులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ, సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాల్లో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని తెలిపారు. సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, ఇటీవల కాలంలో సీసీ కెమెరాల సహాయంతో కేసులు చేధించడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు లేని కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, వారికి పోలీస్ శాఖ సహకారం ఉంటుందని తెలిపారు. ఈసందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలూద్దీన్, ఎస్ఐ మహేందర్ లను ఏసిపి అభినందించారు.

## నేర సమీక్ష సమావేశం నిర్వహించిన డిసిపి భాస్కర్



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్, ఐపీఎస్ జిల్లాలోని బెల్లంపల్లి గ్రామీణ సర్కిల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో గురువారం బెల్లంపల్లి డివిజన్ కు సంబంధించిన నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశోధనలో ఉన్న కేసులను పరిశీలించి, వాటిపై డివిజన్ కు సంబంధించిన అధికారులకు తగు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ ఏ రవికుమార్, బెల్లంపల్లి డివిజన్ పరిధిలోని సీఐ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు

## వినాయక చవితి ఉత్సావాలు



**5 వ రోజు నిమజ్జన మహోత్సవ వేడుకలను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో వినాయక చవితి ఉత్సవాల ఐదవ రోజు నిమజ్జనం మహోత్సవ వేడుకలను బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ స్థానిక సీఐ మున్నూరు కృష్ణతో కలిసి పర్యవేక్షించారు. స్థానిక కల్కి చేరు మినీ ట్యాంక్ బండ్ పై వినాయక నిమజ్జనం జరుగుతున్న సందర్భంగా ఎలాంటి ఇబ్బంది కలగకుండా అక్కడ దగ్గరుండి నిమజ్జన మహోత్సవానికి అవసరమగు తగు సూచనలు సలహాలు మున్సిపల్ సిబ్బందికి తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో పెద్ద హనుమాన్ ఆలయ కమిటీ అధ్యక్షుడు నార్ల ఉదయ్ గుప్త ,పాత రామ్ మందిర్ అధ్యక్షుడు శంకర్,లక్ష్మణ్ మున్సిపల్ సిబ్బంది ఉన్నారు%ట

## వినాయక మండపాలను సందర్శించిన పోలీసు, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ తో కలిసి పట్టణ సీఐ మున్నూరు కృష్ణగారు సందర్శించడం జరిగింది.ఈ నెల 17,18 తేదీలలో రాత్రి పూట జరిగే నిమజ్జన మహోత్సవం సందర్భంగాఎలాంటి ఇబ్బందులు లేకుండా నిమజ్జనం జరిగే రూట్ ను ,కల్కి చేరు వద్ద క్రేన్, జేసీబీ,లైటింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు . ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ సిబ్బంది తో పాటు మున్సిపల్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు .

## శివ పార్వతి గణేష్ మండలిలో బలరాముడు అవతారంలో వినాయకుడు



టైమ్స్ ఆఫ్ వార్త-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ని కోట గల్లీలో గల శివపార్వతి గణేష్ మండలి లో బలరాముని అవతారంలో ఉన్న వినాయకున్ని ప్రతిష్టించి భక్తుస్పదలతో పూజలు నిర్వహించారు. శ్రీ శివ పార్వతి గణేష్ మండలి కోటగల్లి ఆధ్వర్యంలో బాల రాముని అవతారంలో ఉన్న ఆ గణేశునికి ఎంతో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో మండలి సభ్యులు చింతకాయల రాజు, ఆకుల అరుణ్ కుమార్, చింతకాయల ఫణిందర్, చింతకాయల అరుణ్, పెద్దలు ముత్యాల నర్సారెడ్డి, మహిళలు, పిల్లలు ఈ పూజా కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## సింగరేణిలో ఐటిఐ అప్రెంటిస్ షిప్ కొరకు దరఖాస్తు చేసుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి ఆధ్వర్యంలో 2024-25 విద్య సంవత్సరానికి వివిధ ట్రేడ్ లలో ఐటిఐ (ఎన్సివిటి) అభ్యర్థులు అప్రెంటిస్ షిప్ శిక్షణ కొరకు ఆసక్తిగల, అర్హులైన అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకునేందుకు ఏరియాలోని ఎంవిటిసి లో దరఖాస్తు చేసుకోవాలని సింగరేణి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభ్యర్థులు మొదటగా ప్రభుత్వ వెబ్ పోర్టల్ అప్రెంటిస్ షిప్ ఇండియా లో తమ పేర్లు నమోదు చేసుకున్న తర్వాత సింగరేణి వెబ్ పోర్టల్ లో ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాత వెబ్ పోర్టల్ అప్రెంటిస్ షిప్ లో ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్న అభ్యర్థులు ఎన్ఏపిఎస్ కొత్త వెబ్ పోర్టల్ అప్రెంటిస్ షిప్ ఇండియా కి మైగ్రేట్ చేయాలని మైగ్రేషన్ విధానం ఎంవిటీసీలో ప్రదర్శింపబడుతుంది, అదేవిధంగా సింగరేణి వెబ్ పోర్టల్ లో సైతం ఉంచబడుతుందని తెలిపారు. సింగరేణి వెబ్ పోర్టల్ సెప్టెంబర్ 7 నుండి 23 వరకు తెరిచి ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను సెప్టెంబర్ 9 నుండి పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఉత్తర్వుల యొక్క పోర్టల్, ఉత్తర్వులు, అనుబంధం-ఏ లో ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం సెప్టెంబర్ 10 నుండి ఏరియా ఎంవిటిసి వద్ద హార్డ్ కాపీని సమర్పించాలన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అన్నదానం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన సంకినేని వరుణ్ రావు బీజేవైఎం నాయకులు**

టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతురాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ (కొత్త) కాలనీలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద బిజె.వై.ఎం, నాయకులు సంకినేని వరుణ్ రావు. గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అన్ని దానాలలో అన్నదానం గొప్పది అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలన్నారు. ప్రజలు గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిబాబా. మండల అధ్యక్షులు గాజుల మహేందరు. ఎల్లబోయిన బిక్షం. పూసపెల్లి శ్రీను. పోడేటి సాయి కృష్ణ. నారాయణదాసు పండు. నరేష్. బొజ్జ యాదగిరి. తదితరులు పాల్గొన్నారు.

## యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక మండపంలో ప్రత్యేక పూజలు

**కార్పొరేటర్ రవీందర్ రెడ్డి దంపతులు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గుడా యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ సతీమణి ఆవుల రాధిక రెడ్డి, అనంతరం నవజీవన్ నగర్,వినాయక్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి విచ్చేసి గణనాథునికి పూజలు నిర్వహించి కమిటీ సభ్యులులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, పంజా రాంచందర్, ముదిరాజ్, యాదయ్యా, కృష్ణా కాకా,శ్రీనివాస రాజు,కృష్ణా మూర్తి,వ ుహేందర్ రెడ్డి,ఎడ్ల ప్రభాకర్,ఎడ్ల అశోక్, ఎడ్ల శ్యామ్,ఎర్ర మహేష్,మల్లారెడ్డి, మల్లేష్ గౌడ్, ఎం.సుధాకర్,సత్తి యాదవ్, వై డబ్ల్యూ ఏ అధ్యక్షులు ఆర్.యం.సురేష్ కమిటీ సభ్యులు రాజు, గజానంద్,శంకర్, నరసింహ,కృష్ణా వినాయక్ నగర్ అధ్యక్షులు సిద్దిరాములు ,ప్రధాన కార్యదర్శి శివకుమార్,శ్రీనివాస రావు,రిషి యాదవ్,సందీప్ నవజీవన్ నగర్ అధ్యక్షులు అరుణ్ కుమార్, సభ్యులు సర్వాన కుమార్,భాస్కర్ రెడ్డి గంగోని చంద్రశేఖర్ రాజీవ్ గాంధీ నగర్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్,ప్రధాన కార్యదర్శి ఎన్ కే నరేష్, గిరి సాగర్ తోపాటు భారీసంఖ్యలో భక్తులు, కాలనీ వాసులు యువకులు పాల్గొనడం జరిగింది...

TIMES OF VARTHA (13-09-2024)MAD_times of varha main (13-2).qxd 9/13/2024 6:40 AM Page 7



# అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌పై బదిలీ వేటు

**ఇంజనీర్ ఇన్ చీఫ్ ఆదేశాలను బేఖాతర్**
**జాయినింగ్ రిపోర్టును తిరస్కరించిన జోనల్ కమిషనర్**
**గణేష్ నిమజ్జనం తరువాత ఆమోదిస్తమని వెల్లడి**
**ఇతనిపై గతంలోనూ డీసిల్టింగ్ కేసులో అవినీతి ఆరోపణలు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జిహెచ్ఎంసిలో ఏళ్ళ తరబడి ఒకే చోట ఉద్యోగం చేస్తున్న అధికారులను బదిలీ చేస్తూ కమిషనర్ ఆమ్రపాలి ఉత్తర్వులు జారీచేశారు. ఇందులో భాగంగా ఫలక్నమా లోని ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. శంకర్ పై బదిలివేటు పడింది. ఇతని పై గతంలోనూ ఎన్నో అవినీతి ఆరోపణలు ఉన్నాయి. బి.శంకర్ గతంలో జూబ్లీ హిల్స్ సర్కిల్ లో ఏఈ పనిచేస్తున్నప్పుడు 2014 నాల పూడిక తీతల్లో అవకతవకలు పాల్పడి, జైలుకు కూడా వెళ్లిన సందర్భాలు ఉన్నాయి . అయినా అతని తీరు మార్చుకోకుండా ఫలక్నమ విభాగంలో కూడా అవినీతికి పాల్పడడంతో జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కూకట్పల్లి కి బదిలీ చేస్తూ, వినాయక నిమజ్జనం తరువాత విధులలో జాయిన్ కావాలని ఇంజనీర్ ఇన్ చీఫ్ 31.08.24 నాడు ఆదేశాలను జారి చేయగా, అట్టి ఆదేశాలను బేఖాతరు చేస్తూ బి.శంకర్ 03.09.24 నాడు కూకట్పల్లి జోనల్ కమిషనర్ కి జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వగా, అతని జాయినింగ్ రిపోర్ట్ ని తిరస్కరించారు. జిహెచ్ఎంసి లో ఉన్న పెద్ద నియోజకవర్గాలలో కూకట్పల్లి నియోజక వర్గం ఒకటి. దీనికి రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇలాంటి నియోజకవర్గంలో ఇటువంటి అధికారికి బాధ్యతలు ఇవ్వడంపై సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారు...

## వికలాంగులకు బ్యాటరీ సైకిల్ పంపిణీ



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని ఇద్దరు వికలాంగులకు బ్యాటరీ సైకిల్ లను ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా డెవలపర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఉచితంగా పంపిణీ చేశారు. గత కొన్ని సంవత్సరాల పాటు అనేక సామాజిక కార్యక్రమాల్లో శ్రీనివాస్ రెడ్డి వికలాంగుల కోసం, వారి అభివృద్ధి కోసం ఎప్పుడూ పాటుపడుతూ ఉండేవాడని అన్నారు. సుమారు ఒక్క బ్యాటరీ సైకిల్‌కి 45 వేల విలువగల బ్యాటరీ సైకిల్ ఇవ్వటంతో వారికి ఎంతో మనో ధైర్యం కల్పిస్తున్నట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తాళ్లపల్లి రమేష్, మోడెం రఘు మాధవ్, పిట్టల భాస్కర్, జోగుల సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాటల యుద్ధం!

(మొదటి పేజీ తరువాయి)..

నాయకులను సైతం అరెస్ట్ చేశారు. 19 మందిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

**తెలంగాణ పవర్ ఏంటో చూపిస్తా : కౌశిక్**

గులాబీ పార్టీ సభ్యుడని ప్రకటించిన అరికెపుడి గాంధీ ఇంటికి వెళ్లి ఇంటి మీద గులాబీ జెండా ఎగురవేసి,కండువా కప్పి, తెలంగాణ భవన్ కు కేసీఆర్ దగ్గరకు తీసుకువద్దామని అనుకున్నట్లు,కానీ పోలీసులు బయటకు వెళ్లకుండా హౌజ్ అరెస్ట్ చేశారని పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.. కానీ అరికెపుడి గాంధీ తన ఇంటికి వస్తారని తెలియటంతో పూర్ణ కుంకుమ తో మంగళ హారతులు పడుతూ స్వాగతం పలుకటానికి సిద్ధంగా ఉంటే గాంధీ, అతని అనుచరులు తన ఇంటిపై రాళ్ల దాడి చేశారని ఆరోపించారు. ఇంట్లో అద్దాలు పగిలి పొగ, ఇంట్లో హార్ట్ పేషెంట్ ఉన్నారని తెలిపారు.ఆంధ్రోళ్లు దాడి చేస్తే తెలంగాణ బిడ్డలం ఉరుకుంటామా%%. రేపు తెలంగాణ పవర్ ఏంటో చూపిస్తా అన్నారు.రంగారెడ్డి జిల్లాలోని పార్టీ శ్రేణులతో కలిసి రేపు గాంధీ ఇంటి మీద గులాబీ జెండా ఎగురవేస్తాం అన్నారు. పోలీసుల సమక్షంలోనే దాడి జరిగితే అపలేదని విమర్శించారు.

## వినాయక మండపాలను దర్శించుకున్న తూము వినయ్ కుమార్, తెల్ల హరికృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోనీ పలు డివిజన్‌లో బస్తీల లో, కాలనీల లో గల వినాయక మండపాలను స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకొని, అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని ఆ విగ్నేశ్వరుని కృపకు పాత్రులైన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓబిసి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, ఏనుగుల సందీప్, టింకు పైల్వాన్, పవన్, శ్రీకాంత్, మల్లేష్ తదితరులు పాల్గొని దక్షించుకోవడం జరిగింది.

## గురుకులాల్లో పిల్లలకు స్పాట్ కౌన్సిలింగ్ పేరుతో తప్పుడు సమాచారం

**సూర్యాపేట జిల్లా ఇమామ్ పేట గురుకుల యాజమాన్యం**
**ఆందోళనకు ధర్నాకు దిగిన విద్యార్థిని విద్యార్థుల పేరెంట్స్**
**ఉద్రిక్తత వాతావరణం నెలకొన్న స్కూల్ ఆవరణ**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)







సూర్యాపేట జిల్లా ఇమామ్ పేట బాలికల గురుకుల పాఠశాలలో స్పాట్ కౌన్సిలింగ్ పేరుతో విద్యార్థిని,విద్యార్థులకు పేరెంట్స్ కు గురుకులాల యాజమాన్యం తప్పుడు సమాచారం ఇచ్చారు. వివరాల్లోకి వెళితే ఐదవ నుండి 9వ తరగతి వరకు స్పాట్ కౌన్సిలింగ్ అని చెప్పి తమ తమ సర్టిఫికెట్లను తీసుకొని 9 గంటలకు సూర్యాపేట జిల్లా ఇమామ్ పేట గురుకుల పాఠశాలకు రమ్మని గురుకులాల యాజమాన్యం చెప్పడంతో విద్యార్థిని,విద్యార్థుల వారి తల్లిదండ్రులు తమ తమ పనులను వదులుకొని దూరం ప్రాంతాల నుండి వచ్చి సాయంత్రం నాలుగు గంటల వరకు కూడా తమ పిల్లలకు సీట్లు రాకపోవడంతో ఏం జరుగుతుందని తెలుసుకోగా తీరా చూస్తే ఐదో తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు ఎగ్జామ్ రాసిన వారికి సీట్లు ఇస్తున్నామని స్కూలు యాజమాన్యం చెప్పడంతో నిరాశకు లోనైనారు. ఎగ్జామ్ రాసిన వారికి సీట్లు ఇస్తున్నామని ముందే స్టేట్మెంట్ ఇస్తే మేము తమ తమ పనులను వదిలి పెట్టుకొని, ఇంత ఖర్చు పెట్టుకుని ఇంత దూరం వచ్చేవారం కాదని ఆందోళనకు దిగారు. ఏ ఏ గురుకులాలో ఎన్ని ఖాళీ ఉన్నాయి ఏ క్లాస్‌కి ఎన్ని ఉన్నాయో ముందే ఇన్ఫర్మేషన్ ఇచ్చి ఉంటే , వేల మందిమీ తిండి తిప్పలు లేకుండా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉండే వారిమీ కాదు ,మేము ఇక్కడికి రాకపోయేవారమని విద్యార్థిని,విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ ముందు మెయిన్ రోడ్డు పై ధర్నాకు దిగారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసి రోడ్డుపై బైఠాయించినారు. ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోవడంతో సూర్యాపేట రూరల్ ఎస్సై బాలు నాయక్ తన సిబ్బందితో వచ్చి ట్రాఫిక్ క్లియర్ చేసి ఆందోళనను సద్దుమణిగే విధంగా చేసినారు. గురుకుల స్కూల్ యాజమాన్యం వచ్చి కరెక్ట్ సమాచారం ఇవ్వకపోవడం మా పొరపాటే అని చెప్పడంతో ధర్నాను ఆందోళన ను విరమించుకున్న పిల్లల తల్లిదండ్రులు.

## శ్రీ గణేష్ నవరాత్రుల పూజ, అన్నదానం

**కాంగ్రెస్ నాయకురాలు విద్యకల్పన ఏకాంత్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని పలుకాలనీ లోని వినాయక మండపాలను దర్శించ్చుకుని స్వామి వారి అశీసులను తీసుకోని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గం సీనియర్ నాయకులు ఏకాంత్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు విద్యకల్పన ఏకాంత్ గౌడ్, లు ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గణేష్ గౌడ్, నియోజకవర్గం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జీతేందర్, నియోజకవర్గం కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ సంధ్య, బొట్టు శ్రీను, నాగరాజు, నవీన్, షాలిని, రణధీర్ రెడ్డి, వెంకటరమణ, సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి చేయూత

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వరంగల్ జిల్లా: వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన కొండేటి ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం గురువారం రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ టీమ్ సభ్యులు లేతఆకుల మధుకర్ రెడ్డి, కోల సంపత్... వారి యొక్క కుటుంబ స్థితిగతులను తెలుసుకొని భవిష్యత్తులో వారికి అన్ని విధాల సహాయ సహకారాలు ఫౌండేషన్ పరంగా అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం, 15 లీటర్ల వంట నూనె అందజేశారు. ఈ కార్యక్రమంలో కోమలగిరి రామ, గోధుమల విక్రం, కర్ణాటక వెంకటేశ్వర్లు, వెంకన్న, ముంజ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ఉస్మానియా విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో సిద్ధార్థ డిగ్రీ కళాశాల దిల్ సుక్ నగర్ నందు జిల్లా స్థాయి రెడ్ రిబ్బన్ క్లబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పరుగు పందెం మరియు పోస్టర్ మేకింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ విద్యార్థులు నక్షిత,ఖలీల్ పాషా, రిషిత పాల్గొని ద్వితీయ బహుమతిని సాధించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఈ యాదగిరి రెడ్డి, డాక్టర్ ఎస్ శారదా దేవి మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జ్యోత్స్న ప్రభ అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి,అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి నరసింహ,లైబ్రేరియన్ డాక్టర్ దుర్గాప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆ గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో జీవించాలి

**బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా..**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కెపిహెచ్బి డివిజన్లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా, కూకట్పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు, బాదర్ల భవాని, గణేష్ మండపం దగ్గర ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాతూరి గోపి. సాయి శ్రీనివాస్. రాజేష్ రాయ్. కన్నాలత రమాదేవి. కృష్ణకుమారి. రాధా. లక్ష్మి. మనీ. తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అరుణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన ఇంచార్జి బండి రమేష్, జీవిఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గం ఫేతేనగర్ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అరుణ్ కుమార్ పుట్టినరోజును కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సమక్షంలో బాలానగర్ పార్టీ కార్యాలయంలో జరుపుకున్నారు, ఈ సందర్భంగా బండి రమేష్ శాలువాతో సత్కరించి, కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు , పుష్ప రెడ్డి, లక్ష్మయ్య , కుక్కల రమేష్, వరహాల స్వామి , అస్లాం , నజీర్, నరేందర్, గోవింద్, రమణ, ఇతర నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు..

## టీఎన్జీవోల జిల్లా నూతన కమిటీ ఎన్నిక

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

వరంగల్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక వరంగల్ జిల్లా తెలంగాణ నాలుగవ తరగతి యూనియన్ ఎన్నికలు ఉమ్మడి జిల్లా కొ-ఆర్డినేటర్ ఎల్.దాస్యనాయక్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా టిఎన్జిఓ అధ్యక్షులు గజ్జెల రాంకిషన్ మాట్లాడుతూ..... నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లాలో నాలుగవతరగతి ఉద్యోగుల సంక్షేమానికి పాటూపడాలని తేలుపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి నియమక పత్రాలు వరంగల్ జిల్లా టి ఎన్ జి ఓ అధ్యక్షుల చేతుల మీదుగా ఇచ్చారు. నూతన అధ్యక్షులుగా ఎం.సాంబయ్య, కార్యదర్శి కె.భానుప్రకాష్ అసోసియేట్ ప్రెసిడెంట్ కె.మల్లేశంఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాలుగువ తరగతి అసోసియేట్ అధ్యక్షులు ఎల్. దాస్యనాయక్ వరంగల్ జిల్లా టీఎన్‌జీవో అధ్యాక్షులు జి.రాంకిషన్, కార్యదర్శి జి.వేణుగోపాల్, కోశాధికారి పి.సదానందం, జిల్లా భాధ్యులు రజనీకాంత్ హనుమకొండ



నాలుగవ తరగతి కార్యదర్శి సిహెచ్ రాజు ఫాలుగొన్నారు.